


www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper






ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com



ఆదివారం 21 - ఏప్రిల్ - 2024










సేవా భారత్

www.cinemaabazar.com

# సినిమా బజార్


Telugu Cinema Daily e Paper

seva bharat

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు Cell: 8019014080 rambabumediahouse@gmail.com ఆదివారం 21- ఏప్రిల్ - 2024

## గేమ్ ఛేంజర్ లో కమల్?





ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ చేసిన ఆచార్య సినిమా ఫ్యాన్స్ ను బాగా డిజప్పాయింట్ చేసింది. ఆచార్య తర్వాత రామ్ చరణ్ సోలో హీరోగా శంకర్ దర్శకత్వంలో చేస్తున్న పాన్ ఇండియా సినిమా గేమ్ ఛేంజర్. దిల్ రాజు ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. ఈ సినిమాను శంకర్ నెక్స్ట్ లెవెల్ లో తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. గేమ్ ఛేంజర్ సినిమాలో శంకర్ ఎన్నో సర్‌ప్రైజ్ లు ప్లాన్ చేస్తున్నాడట.గేమ్ ఛేంజర్ సినిమాలో లోకనాయకుడు కమ ల్ హాసన్ తో శంకర్ ఓ సర్ ప్రైజ్ క్యామియో చేయిస్తున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఒకేసారి కమల్ తో ఇండియన్2, చరణ్ తో గేమ్ ఛేంజర్ చేసిన శంకర్, గేమ్ ఛేంజర్ కోసం కమల్ ను రిక్వెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. నేషనల్ వైడ్ గా గేమ్ ఛేంజర్ పై ఉన్న హైప్ ను పెంచేందుకు శంకర్ ఇలా ప్లాన్ చేసినట్లు టాక్. నిజంగా కమల్ ఈ గెస్ట్ రోల్ చేస్తే మాత్రం గేమ్ ఛేంజర్ కు అది చాలా పెద్ద ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. ఇప్పటికే కల్కిలో ఓ కీలక పాత్ర చేస్తున్న కమల్, ఈ సినిమాలో కూడా నటిస్తే ఆడియన్స్ కు పండగే. ఇదిలా ఉంటే కమల్ గేమ్ ఛేంజర్ లో కనిపిస్తాడని తెలిసినప్పటి నుంచి మెగా ఫ్యాన్స్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మరి గేమ్ ఛేంజర్ లో కమల్ నిజంగా ఉన్నాడా లేదా ఇవన్నీ పుకార్లేనా అన్నది టీమ్ అఫీషియల్ గా చెప్తే తప్ప క్లారిటీ రాదు.

## మెగాస్టార్ చిరంజీవి గారి చేతుల మీదుగా "భజే వాయు వేగం" టీజర్



కార్తికేయ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భజే వాయు వేగం'. ప్రశాంత్‌రెడ్డి చంద్రపు దర్శకుడు. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తున్నది. శనివారం ఈ సినిమా టీజర్‌ను అగ్ర నటుడు చిరంజీవి 'విశ్వంభర' సెట్‌లో విడుదల చేశారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు టీజర్ చాలా ఇంప్రెసివ్‌గా ఉందని, తన అభిమాని..తమ్ముడు లాంటి వాడు అయిన కార్తికేయ నటిస్తున్న ఈ సినిమా విజయం సాధించాలని చిరంజీవి ఆకాంక్షించారు. డ్రగ్స్ కేసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తండ్రీకొడుకుల బంధం ప్రధానంగా టీజర్ ఆకట్టుకుంది. 'ప్రతి ఒక్కరి లైఫ్‌లో ఒకరుంటారు. వారి కోసం ఏం చేయడానికైనా మనం వెనకాడం. నా లైఫ్‌లో అది మా నాన్న' అని కార్తికేయ చెప్పిన డైలాగ్ ఆసక్తిని పెంచింది. యాక్షన్ ఘట్టాలు కూడా ఆకట్టుకున్నాయి. ఐశ్వర్య మీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్.డి. రాజశేఖర్, సంగీతం: రథన్, దర్శకుడు: ప్రశాంత్ రెడ్డి చంద్రపు.

## 'వాలంటీర్' ఫస్ట్ లుక్ విడుదల



చిన్నికృష్ణ ప్రొడక్షన్స్ పతాకంపై సూర్య కిరణ్, దీయ రాజ్ హీరోహీరోయిన్లుగా ప్రసిద్ దర్శకత్వంలో పి. రాకేష్ రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందిన సామాజిక ఇతివృత్తాంతంతో రూపొందిన ఎంటర్‌టైనర్ 'వాలంటీర్'. ఈ చిత్రం ఇటీవల తిరుపతిలో ఫస్ట్ లుక్ కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. " 'లక్ష్మీస్ ఎన్టీఆర్' తర్వాత నేను చేస్తున్న రెండో చిత్రమిది. మా చిత్రంలో ఎమ్ ఎల్ సి దువ్వాడ శ్రీనివాస్ కీలక పాత్ర పోషిస్తున్నారు. నేటి రాజకీయ పరిస్థితులలో వాలంటీర్ పాత్ర గురించి విశదీకరించే చిత్రమిది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో మిగతా వివరాలు తెలియజేస్తాము" అన్నారు.

## కాంగ్రెస్ గూటికి మరో యువ నిర్మాత



తెలుగు సినీ రంగం లో పలు చిత్రాలు నిర్మించిన ఫాషనేట్ ప్రొడ్యూసర్ sk బషీద్ కాంగ్రెస్ గూటికి చేరారు. రీసెంట్ గా ఆయన AP కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సమక్షంలో పులివెందులలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ప్రస్తుతం SK బషీ ద్ తెనాలి నియోజక వర్గం నుంచి MlA అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా నేడు బి ఫాం అందుకున్నారు బషీద్.

అమ్మనాన్న™
అనాథుల పుణ్యక్షేత్రం

DONATE US >



అభాగ్యులకు చేసే నిస్వార్థ సేవ
మనం చేసే అత్యుత్తమమైన సేవ

www.ammananna.org

86 86 474 474
Contact: 86 86 434 434

## ఏ పార్టీని టార్గెట్ చేయలేదు



"ప్రతినిధి-2' వ్యవస్థను ప్రశ్నించే నిజాయితీపరుడైన జర్నలిస్ట్ కథ. కలం వీరులకు నివాళిగా ఈ సినిమాను తెరకెక్కించాను. ఇందులో ఏ రాజకీయ పార్టీని టార్గెట్ చేయలేదు' అన్నారు సీనియర్ జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తాపు. ఆయన దర్శకుడిగా పరిచయమవుతూ నారా రోహి త్ హీరోగా తెరకెక్కించిన చిత్రం 'ప్రతినిధి-2' ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శ కుడు మూర్తి దేవగుప్తాపు మాట్లాడుతూ 'నాకు కాలేజీ రోజుల నుంచే సినిమాలపై ఆస క్తి ఉంది. అప్పుడు నాటకాలు వేసేవాళ్లం. అలాగే పుస్తకాలు బాగా చదవడం, కథలు రాసే అలవాటు ఉండటం వల్ల సినిమా రంగంపై ఆసక్తి పెరిగింది. దర్శకత్వం తాలూకు మెళకువలను నేర్చుకోవడంతో పాటు ఎంతో రీసెర్చ్ చేసి ఈ సినిమాను మొదలుపెట్టాను' అన్నారు. ఈ సినిమాలో హీరో జర్నలిస్ట్ పాత్రలో నీతి, నిజాయితీలకు ప్రతిరూపంగా కనిపిస్తాడని, నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడుతాడని, పాత్రికే యులను హీరోలుగా చూపించాలనే గొప్ప ఉద్దేశ్యంతో ఈ సినిమా చేశానని ఆయన తెలిపారు. 'ఈ సినిమాలో హీరో చాలా పెద్ద ఇష్యూని డీల్ చేస్తాడు. వ్యవస్థను ప్రశ్నించడంతో పాటు దానిని సంస్కరించే బాధ్యతను కూడా తీసుకుంటాడు. ఇది ప్రాపగాండ మూవీ అసలే కాదు. ఏ రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా తీయలేదు. ప్రస్తుతం రాజకీయాల గురించి, ప్రజల భావజాలం గురించి ఈ సినిమాలో లోతుగా చర్చించాం' అని మూర్తి దేవగుప్తాపు అన్నారు. తన దగ్గర నాలుగు కథలు సిద్ధంగా ఉన్నాయని, సినిమా పట్ల పాషన్‌ను ఇక ముందు కూడా కొనసాగిస్తానని మూర్తి దేవగుప్తాపు పేర్కొన్నారు.